



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 12


## అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు...

- ఫోర్ వీల్ వాహనాలు ఉన్నవారికి లబ్ధి
- గ్రామంలో 24 ఇండ్లు మంజూరు చేస్తే రెండు ఇల్లు మాత్రమే మాదిగలకు ఇచ్చారు
- అర్హత ఉన్నా మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వరా..
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామ యువకుడు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : గ్రామంలోని నాయకులు కుమ్మక్కై అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కట్టబెడుతున్నారని అర్హత ఉన్న అసలైన నిరుపేదలైన మాదిగలకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని బుధవారం ఆ గ్రామ యువకుడు పి. రాజు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశాడు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా మాదిగలకు రెండు ఇండ్లు మాత్రమే మంజూరు చేసి ఫోర్ వీల్ వాహనాలు ఉన్న వారికి అధిక మొత్తంలో ఇండ్లు మంజూరు చేశారన్నారు. గ్రామంలో సుమారుగా 150 కి పైగా ఎస్సీ మాదిగ కుటుంబాలు నివసిస్తాయి అందులో మెజారిటీగా ఇల్లు లేని వారు, కూలిపోయే స్థితిలో, ఇల్లు కూలిపోయి ఇతరుల ఇండ్లలో కిరాయికి ఉంటున్న వారు, ఉన్నారని అన్నారు. గ్రామంలో అసలైన అర్హులను పక్కన పెట్టి అనరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఇల్లు కట్టకుండా బిల్లులు లేపి ప్రజాధనం లూటీ చేయాలని కొందరు నాయకులు చూస్తున్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకుని ఇల్లు కట్టకుండా నాన్చుతూ ఇంకా ఇల్లు కట్టని వారి వివరాలు సేకరించి వారిని అనర్హులుగా ప్రకటించాలన్నారు. అసలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి సామాజిక న్యాయం పాటించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### మహిళలు చాకలి ఐలమ్మను

# స్ఫూర్తిగా తీసుకోవాలి



### సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు10): మహిళాలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తినారని.చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే గత కేసీఆర్ ప్రభుత్వంలో చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిలను ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించారని అన్నారు.కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జె లక్ష్మయ్య యాదవ్, యూత్ అధ్యక్షులు సామేల్ రాజ్,మాజీ కౌన్సిలర్‌బాదావత్ రవినాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాట సురేష్, బుచ్చిరెడ్డి, వెంకట్‌రాజీరెడ్డి, యు శ్రీనివాస్,యాదగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కొత్తూరు మున్సిపాలిటీలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్రప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని పకడ్బందీగా అమలుచేస్తూ అన్నివర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నదని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో



## నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

### రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10 ): విద్యార్థులకు నాణ్యమైన పౌష్ఠికాహారం అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం కోట్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడి, చౌక ధర దుకాణాలను కమిషన్ సభ్యులు భారతి, శారద , ఆనంద్ లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. మిగతా 2లో

# పందుల బెడదపై నందివనపర్తిలో గ్రామ సభ

**- ఎన్నో ఏళ్ళుగా పందులతో విసిగి పోతున్నాం అన్న గ్రామస్థులు**

**- ముక్త కంఠంతో పందులు గ్రామం నుంచి తరిమెయ్యాలని తీర్మానం**



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): మండల కేంద్రం లోని నందివనపర్తి గ్రామం లో పందుల బెడదపై గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో గ్రామస్తులు పాల్గొని మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ళుగా పందులతో విసిగిపోయమని, గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతున్నా, పందుల బెడద మాత్రం తప్పడం లేదని, గుడి, బడి అని తేడా లేకుండా, అన్ని విధుల్లో విచ్చలవిడిగా స్వైర విహారం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రహరి లేని ఇళ్ల ప్రజలు, గ్రామం దగ్గర ఉన్న పంట పొలాల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వంట పాత్రలను మురికి చేస్తున్న పందుల వల్ల ఎన్నో రోగాల భారిన పడుతున్నామని మహిళలు ఆరోపించారు. చేతికొచ్చిన పంటలను నాశనం చేస్తూ రైతులకు ఎంతో నష్టం చేకూరుస్తున్నాయని అన్నారు. పందుల పెంపకం దారులకు ఎన్నో మార్లు తమ మొర విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని, వారి చెవిన పేనే పారడం లేదని ఆగ్రహంగా వ్యక్తపరిచారు. ఇకనైనా తక్షణమే పందుల బెడద నుంచి తమను విముక్తి చేయాలని గ్రామ సభలో విన్నవించారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ.. పందులు లేని నందివనపర్తి గ్రామాన్ని తీర్చి దిద్దాలంటే గ్రామస్థులు తనకు సహకరించాలని, పందుల పెంపకం దారులతో ఎన్నో మార్లు ఈ విషయమై చర్చించినా స్పందిచడం లేదని, ఇక ఉపేక్షించేది లేదని, సోమవారం వరకు పందులు పెంపకం దారులకు గ్రామ సభ సమయం ఇస్తున్నట్లు, ఆ లోపు వారే పందులు తరలించాలని, లేని చో తామే తరలింప చేస్తామని, గ్రామస్తులు తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి, సొసైటి మాజీ చైర్మన్ మల్లా రెడ్డి, నంది వనపర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యయులు కిషన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు నేరే శ్రీశైలం, ముచర్ల యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దతూప్రలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనితకు ఘన స్మరణ**

శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : తెలంగాణ ప్రజల పోరాట చరిత్రలో స్ఫూర్తిదాయక స్థానం సంపాదించిన వీరవనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి శంషాబాద్ మండలం పెద్దతూప్ర గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ప్రత్యేక అతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ మాట్లాడుతూ... "భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం ప్రతి మహిళకు, ప్రతి తెలంగాణ పౌరుడికి స్ఫూర్తి. ఐలమ్మ చూపిన ధైర్యమే మన సమాజంలో సమానత్వానికి పునాది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బి లక్ష్మయ్య మాట్లాడుతూ... "ఐలమ్మ పోరాటం వల్లే బలహీన వర్గాలు తమ హక్కుల కోసం ఎదిరించే ధైర్యం సంపాదించాయి. ఆమె నిజమైన తెలంగాణ కూతురు" అని అన్నారు. సీనియర్ నాయకుడు డి నరసింహా మాట్లాడుతూ "ఇలాంటి వర్ధంతి కార్యక్రమాలు యువతలో చైతన్యం నింపుతాయి. ఐలమ్మ ఆత్మవిశ్వాసం తరతరాలకు మార్గదర్శి" అని తెలిపారు. కార్యక్రమంలో డి రాజు, డి అంజయ్య, డి గౌతమ్, డి నరేష్, డి శేఖర్, డి కుమార్, ఎన్ చెన్నకేశవ్, ఎన్ మహేష్, ఎం రాములు,



ఎండి ఆజం, బి ఆంజనేయులు, డి నారాయణ, సిద్ధార్థ్, డి మహిపాల్, డి విష్ణుచైతన్య, డి సాయిబాబా, జీ వంశీ, డి రమేష్, డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఐలమ్మకు ఘనంగా నివాళు లర్పించారు.

## వీరనారీ చాకలి ఐలమ్మకు నందిగామలో ఘన నివాళులు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): తెలంగాణ సాయుధపోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నందిగామ మండల కేంద్రంలో ఐలమ్మ ఉత్సవకమిటి అధ్యక్షులు, సింగిల్‌విండో డైరెక్టర్ చింతలపల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ మార్కెట్‌కమిటి డైరెక్టర్ చింతలపల్లి నర్సింహ్మా ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రజాకార్ల అణిచివేతలను అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఐలమ్మ పోరాటపఠిమను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోర్ర ఆంజనేయులు, చెన్నయ్య, యాదయ్య,యాదగిరి, గిరి, విశ్వనాథం, శివాజీ, కిష్టయ్య, చందు, స్వామి, సిద్ధులు, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో మొక్కలు నాటించిన దాత

**-స్వంత నిధులతో 100 మొక్కలు నాటించిన దాత**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): చేవెళ్ల రచ్చబండ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్మించిన స్మశానవాటిక పరిసరా ప్రాంతాల్లో చేవెళ్ల వాస్తవ్యులు బండారి చెన్నారెడ్డి సుమారు రూ.60వేలు ఖర్చు చేసి 100 మొక్కలు నాటించారు. వీటిలో నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు కూడా నాటారు. ఈసందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మల్గారి మల్లారెడ్డి మాట్లాడుతూ..... స్మశానవాటికలో మొక్కలు నాటడం వల్ల అంత్యక్రియల నిమిత్తం స్మశానవాటికకు వచ్చే ప్రజలకు స్వచ్ఛమైన గాలితో పాటు కూర్చోవడానికి వీలుంటుందన్నారు. చెన్నారెడ్డి మంచి మనసుతో ముందుకొచ్చి నీడనిచ్చే చెట్లతో పాటు పండ్ల మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. బండారు చెన్నారెడ్డి చేసిన మంచి పనికి చేవెళ్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** కొత్తూరు మున్సిపాలిటీలో బుధవారం కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు జాండగూడెం సుదర్శన్ గౌడ్, స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా అమెజాన్, సే ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన చెరువుకట్ట మరమ్మత్తు పనులు పూర్తి కావటంతో సాయిరెడ్డి చెరువును సందర్శించారు. అనంతరం 4వ వార్డులో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామంలో తిమ్మాపూర్ రైతువేదిక నుండి తిమ్మాపూర్ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వరకు నిర్మిస్తున్న తిమ్మాపూర్ బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోను సాధ్యమని, గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా అభివృద్ధికి నోచుకోని షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుంచేందుకు శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వీర్లపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి, నాయకులు ఇందూరి శ్రీనివాస్, కర్రోళ్ల సురేందర్, ఎర్రవెల్లి నవీన్ చారి, గోవింద్ నాయక్, చిల్కమర్రి నర్సింహ, విజయపాల్ రెడ్డి, మహేష్ గౌడ్, భార్గవ్ గౌడ్, శివశంకర్ గౌడ్, అంజి నాయక్, సోమ్లా నాయక్, బాలు నాయక్, శంకర్ నాయక్, హనమంత్ నాయక్, తీగాపూర్ ఆంజనేయులు, నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, అంగన్వాడీలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు ప్రణాళిక బద్ధంగా మెనూ ను రూపొందించిందని, దానికి అనుగుణంగా మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ప్రజల, విద్యార్థుల సమస్యలను తెలిపేందుకు పాఠశాల, చౌక ధర దుకాణాల ఆవరణలో అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన ఫిర్యాదు పట్టికను అమర్చాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీలలో పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించాలని చైర్మన్ సూచించారు. ఎప్పటికప్పుడు రేషన్ నిల్వలను రిజిస్టర్లలో నమోదు చేయాలని అదేవిధంగా సరుకులపై గడువు తేదీని పరిశీలించాలని ఆయన తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కార్డులో నమోదు చేసిన వివరాలను పరిశీలించిన కమిషన్ సభ్యులు సిబ్బందిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలు మండల కేంద్రంలో 24 గంటలపాటు వైద్య సేవలు ఉండాలని అదేవిధంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

కమిషన్ చైర్మన్ పర్యటనలో డిఆర్డిఏ శ్రీనివాస్, డిఇఓ రేణుకా దేవి, డీఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యుఓ కృష్ణవేణి, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో డానియల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శిగా ఫిజికల్ డైరెక్టర్ పర్వతాలు గౌడ్

## శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపక బృందం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 10): కందుకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పర్వతాలు గౌడ్ 2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రీ డా సమాఖ్య కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు ఆధ్వర్యంలో అధ్యాపక బృందం శాలువాతో సన్మానించి శుభాకాంంక్షలు తెలిపారు. ఆయనతో పాటు మిగతా ఫిజికల్ డైరెక్టర్‌లు లాలు నాయక్, ఎం. ఈశ్వర్,భీక్యానాయక్,జి. జగన్,డాక్టర్ బాల్‌రాజ్,డాక్టర్ లక్ష్మణ్‌లను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... జిల్లా కార్యదర్శి నిమతులు కావడం గర్వంగా ఉందని జిల్లా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి ఎంపిక చేసి రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిథ్యం వహించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధాయానికి గండి కొట్టిన రైస్ మిల్లర్...

- యాలాల కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ లో భారీ కుంభకోణం
- రూ 6 కోట్ల విలువచేసే బియ్యం పక్కదారి
- ఫోర్జరీ సంతకాలతో మోసగించారు
- పోలీసులను ఆశ్రయించిన రవి గౌడ్
- నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు
- నిందితులను కస్టడీ కోరనున్న పోలీసులు




యాలాల,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):తాండూరు సబ్ డివిజన్ పరిధిలో యాలాల మండలంలోని ఓ రైస్ మిల్లర్ బాగోతం బయటపడింది. రూ 6 కోట్లకు పైగా బియ్యాన్ని పక్క దారి పట్టించి ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టాడు ఓ రైస్ మిల్లర్. తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... 2025 జూలై 26 న తాండూర్ మండలం సంగెం కలాన్ గ్రామానికి చెందిన సంగెం రవీందర్ గౌడ్ ( రవి గౌడ్)
కు చెందిన సర్వేనెంబర్ 81/1 చెన్నారం గ్రామ శివారులో కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ పేరుతో ఒక రైస్ మిల్లు ఉన్నట్లు తెలిపారు. ఇట్టి రైస్ మిల్లును తాండూర్ కు చెందిన అవిటి సంతోష్ కుమార్ కు 2022 సంవత్సరంలో ఏడాదికి రూ 10 లక్షల రూపాయలు చొప్పున ఒప్పందం కుదుర్చుకుని లీజుకు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

ప్రభుత్వం రైతుల ద్వారా కొనుగోలు చేసిన వడ్లను బియ్యం గా మార్చడం కోసం లీజుకు నడుపుతున్న సంతోష్ కుమార్ పేరుపై కృష్ణ సాయి రైస్ ఇండస్ట్రీస్ మిల్లుకు వడ్లను తరలించినట్లు చెప్పారు. ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని రైస్ మిల్లు యజమాని వచ్చిన బియ్యాన్ని ప్రభుత్వానికి చెందిన గోడౌన్లకి తరలించాల్సి ఉంది. కానీ అక్రమంగా అట్టి బియ్యాన్ని ఓపెన్ మార్కెట్ కు తరలించి రూ 6 కోట్ల 38 లక్షలకు పైగా ప్రభుత్వ సొమ్మును అపహరించుకున్నట్లు వివరించారు.
2022 - 23 సంవత్సరంలో 142 క్వింటాళ్ల వడ్లు కాగా
2023 - 24 సంవత్సరంలో 17వేల,265 క్వింటాళ్ల వడ్లని పక్కదారి పట్టించి మోసం చేశారని రవీందర్ గౌడ్ పోలీసులకి ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నట్లు డి.ఎస్.పి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన రూ 6 కోట్ల 38 లక్షల 51 వేల రూపాయల పెనాల్టీని విధిస్తూ ప్రభుత్వం నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. రైస్ మిల్లును లీజుపై నడుపుతున్న సంతోష్ కుమార్, మరో వ్యక్తి చల్లా వెంకటేశం, ఇద్దరు కలిసి రైస్ మిల్లు లీజు దారైనా సంతోష్ కుమార్ భార్య శ్వేత కలిసి మిల్లులోని బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ కు తరలించి ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని ప్రభుత్వం గోడౌన్ లో తరలించకపోవడం మూలంగా సుమారు రూ 6కోట్లకు పైగా పెనాల్టీ వచ్చేలా చేసి మోసం చేసారని తాండూరు డిఎస్పి కి ఫిర్యాదు చేసినట్లు వివరించారు.
ఇట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన యాలాల పోలీసులు సివిల్ సప్లై అధికారుల వద్దనుంచి వడ్లకు సంబంధించిన డాక్యుమెంట్ల ను( వడ్లు తరలించిన పత్రాలను) కృష్ణ సాయి ఇండస్ట్రీస్ కి సరఫరా అయిన లారీల




వివరాలు, వాటిని రిసీవ్ చేసుకున్న వివరాలు రైస్ మిల్లు లీజ్ దారు సంతోష్ కుమార్ కు చెందిన బ్యాంకు ఖాతాలు పరిశీలించడం జరిగిందని చెప్పారు.
ఫిర్యాదు దారుడైనా సంగెం రవీందర్ గౌడ్, సంతోష్ కుమార్, భాగస్వామిగా ఉన్న మరో వ్యక్తి చల్లా వెంకటేశం ని నిలదీసి అడగడంతో తాము చేసిన తప్పును అంగీకరించి రూ కోట్ల పది లక్షల రూపాయల విలువ చేసే మూడు బ్యాంకు చెక్కులు అందజేసినట్టుగా చెప్పారు.

అందులో ఒక చెక్కు సంతోష్ కుమార్ ఇచ్చినట్టు మరో చెక్కు సంతోష్ కుమార్ భార్య శ్వేత ఇచ్చినట్లు, మూడవ చెక్కుని చల్లా వెంకటేష్ ఇచ్చినట్లుగా ఉన్నాయని చెప్పారు.అట్టి చెక్కులను ఫిర్యాదుదారుడు రవీందర్ గౌడ్ తన హెచ్ డి ఎఫ్ సి బ్యాంకులో డిపాజిట్ చేయగా, అట్టి మూడు చెక్కులకు సంబంధించిన నగదు మొత్తం లేకపోవడం మూలంగా అట్టి చెక్కులు రద్దు అయినట్లు చెప్పారు. (చెక్ బౌన్స్ ) అంతేకాకుండా ఒక చెక్ అకౌంట్ సంతోష్ భార్య శ్వేత పేరుపై లేదని అట్టి ఎకౌంటు సంతోష్ పేరుపైనే ఉందని బ్యాంకు అధికారులు గుర్తించినట్లు తెలియజేశారు.కేసు విచారణలో భాగంగా 2022 - 23 సంవత్సరంలో ఖరీఫ్, రబి సీజన్ కాగా 2023 - 24 ఖరీఫ్, రబి సీజన్లో ప్రభుత్వం సరఫరా చేసిన వడ్లని కొంత మేరకు రైస్ మిల్లు నిర్వాకుడు సంతోష్ కుమార్ అట్టి బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేసినట్లు నమ్మించి. మిగతా వడ్లు,బియ్యాన్ని బ్లాక్ మార్కెట్లో విక్రయించినట్లు విచారణలో తేలిందని చెప్పారు.అంతేకాకుండా రవీందర్ గౌడ్ ని మరోసారి మోసం చేయాలనే ఉద్దేశంతో సంతోష్ కుమార్ తన వ్యాపార భాగస్వామి అయిన అయిన చెల్లా వెంకటేష్ సూచన మేరకు ఒక చెక్కును తన భార్య శ్వేత సంతకాన్ని తనే ఫోర్జరీ చేసి రవీందర్ గౌడ్ కు ఇవ్వడం జరిగిందనే గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మూడు చెక్కులకు సంబంధించిన మొత్తం రూ కోట్ల పది లక్షల రూపాయలు కూడా వారి బ్యాంకు ఖాతాలో నగదు ఉండని కారణంగా చెక్కులు( రద్దు) బౌన్స్ అయినట్లు చెప్పారు.

రవీందర్ గౌడ్ కి రైస్ మిల్లు నడపడంలో అనుభవం లేని విషయాన్ని గమనించిన ఎ 2 నేరస్తుడు చెల్లా వెంకటేష్,ఏ 1 నేరస్తుడు సంతోష్ కుమార్ లు ప్రభుత్వం నుంచి తీసుకున్న వడ్లని బ్లాక్ మార్కెట్లో విక్రయించి ఫిర్యాదుదారుడికి రూ 6 కోట్ల 38 లక్షల 51 వేల రూపాయల డిమాండ్ నోటీస్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ద్వారా ఇవ్వడానికి కారకులయ్యారని వివరించారు. పోలీసుల చేపట్టిన విచారణ ద్వారా ఏ 1) సంతోష్ కుమార్ మరియు ఏ 2) చెల్లా వెంకటేషంలు చెక్కులపై ఫోర్జరీ సంతకం చేసి ఫ్రాడ్ చేశారని రుజువయినందున అట్టి ఇద్దరు వ్యక్తులను కూడా యాలాల పోలీసులు 9సెప్టెంబర్ 2025 నాడు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. ఇట్టి కేసులో ఇంకా ఎంత మందిని మోసం చేశారనే అంశంతో పాటు బ్లాక్ మార్కెట్లో ఈ వడ్లను ఎవరికి విక్రయించారు. అక్రమంగా సంపాదించిన డబ్బుని ఏ విధంగా ఎక్కడ పెట్టారు అనే విషయాన్ని తెలుసుకోవడం కొరకు పోలీస్ కస్టడీకి కోరడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు

# రక్తమోడుతున్న రహదారులు - మేడ్చల్‌లో వరుస ప్రమాదాలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) మేడ్చల్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు ఆగడం లేదు. ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని నూతనకల్ గ్రామం రైస్ మిల్ మలుపు వద్ద అదుపుతప్పిన ద్విచక్ర వాహనం ఇద్దరికి తీవ్ర గాయాలు కలిగించింది. నూతనకల్ గ్రా మం నుండి శ్రీరంగవరం వైపు వెళ్తున్న TS 08 JA 5131 నంబర్ వాహనంపై ప్రయాణిస్తున్న ఎల్లంపేట గ్రామానికి చెందిన అశోక్, సాయి మలుపులో అదుపుతప్పి కిందపడిపోయారు. వీరిని హుటాహుటిన సీఎంఆర్ ఆస్పత్రికి తరలించారు. మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యూసఫ్ (45), రావల్‌కోల్ గ్రామస్తుడు కాలిపై భారీ లారీ ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కాలును జునుజ్జయ్యేంతలా గాయపడ్డ యూసఫ్‌ను వెంటనే సంప్రద హాస్పిటల్‌కు తరలించారు. సాయంత్రం రావల్‌కోల్ గ్రామంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న సింహాచలం అనే అడ్డాకులిపై రెడీమిక్స్ వాహనం ఎక్కింది. స్థానికులు వెంటనే అతనిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వరుస ప్రమాదాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. “రోడ్డు భద్రతపై అధికారులు మరింత దృష్టి సారించి, పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటే ఇలాంటి దుర్ఘటనలు నివారించవచ్చు” అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## బేస్మెంట్ పైసలు పడ్డయ్ ఇందిరమ్మ ఇండ్లకు బిల్లుల మంజూరు

**-నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ -నెరవేరుతున్న నిరుపేదల సొంతింటి కల**

**-యాలాల కాంగ్రెస్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి**



యాలాల మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 10) మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయం దగ్గర ప్రజాపాలనలో తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన మొదటి విడతలో 39 మంది లబ్ధిదారులను గుర్తించారు.ఇందులో 24 మంది లబ్ధిదారులకు చెందిన నిర్మాణాలు బేస్మెంట్ లెవల్ పూరి చేశారు,బేస్మెంట్ దశలో చెల్లించాల్సిన రూ.లక్ష చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమయ్యాయి.మిగిలిన వారికీ తొందరగా పూరి చేస్తే వారికి ఇప్పిచ్చే బాధ్యత తీసుకుంటానని పేరి రాజేందర్ రెడ్డి అన్నారు,ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుండడంతో పేదోడి సొంతింటి కల నెరవేరుతోంది అన్నారు,దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తు లబ్ధిదారులు వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ మాజీ అధ్యక్షులు అక్బర్ బాబ ఏఎంసీ డైరెక్టర్ గోనెగారి శ్రీనివాస్ అధ్యక్షులు నాగయ్య,ఉపాధ్యక్షులు మోహిజ్,కార్య దర్శి హైమద్, సహాయ కార్యదర్శి గొల్ల చందు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారుతీ, ఉపాధ్యక్షులు శేఖర్ లాలు వెంకటేష్,ఉస్మాన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు,

## పాలన చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

★ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎన్నో కష్టాలు ★ యూరియా కోసం రైతులు అష్టకష్టాలు పడుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం...
★ బీఆర్ఎస్ వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్డి గయాజ్



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): రైతులకు సమయానికి యూరియా అందించలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వికారాబాద్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్డి గయాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్‌లో పిఏసిఎస్ కార్యాలయం దగ్గర ఉదయం 06:00 గంటల నుండి బారులు తీరిన రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మహిళలు, వృద్ధులు తిండి తిప్పలు లేక లైన్లో వేచి ఉండి స్పృహ తప్పి పడిపోయే పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందన్నారు. ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు సంబర పడ్డ ప్రజలు ఇలాంటి దౌర్భాగ్య రోజులు తీసుకొస్తాడని ఊహించలేరని తెలిపారు. అదేవిదంగా జిల్లా నుండే స్పీకర్, సీఎం ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి జిల్లా అభివృద్ధికి ఎలాంటి ప్రత్యేక నిధులు తెచ్చిన పాపాన పోలేదని అన్నారు. జిల్లాలో ఎక్కడ చూసినారోడ్లు అధ్వానంగా తయ్యారయ్యాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నో హామీలను ఇచ్చి వాటిని పూర్తిగా మరిచిపోయారని తెలిపారు. ప్రజలు ఇప్పుడున్న దుర్మార్గ పరిస్థితులను చూడలేక గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనను తలుచుకొని, మార్పు కోసం మీకు ఓటు వేసిన పాపానికి ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు.

# విజయవంతంగా నాగారంలో రక్తదానం



కీసర,మేజర్ న్యూస్ ,(సెప్టెంబర్ 10):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలవుతున్న 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ బస్తీ దవాఖాన ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివేకానంద బ్లడ్ బ్యాంక్ సహకారంతో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది.

ఈ సందర్భంగా 52 మంది ప్రజలు, కార్యాలయ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి స్వయంగా



రక్తదానం చేయడం విశేషంగా నిలిచింది. రక్తదాన శిబిరంలో రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని రక్తదానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.



# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే...


ఉపాధ్యాయులు దశరథ్


ఉపాధ్యాయురాలు హిమబిందు


ఉపాధ్యాయురాలు బి అనురాధ


ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి


ఉపాధ్యాయులు రమేష్

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): కొందుర్గు మండలం నుంచి 2025-26వ సంవత్సరానికి గాను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐదు మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారిణి గాయత్రిదేవి బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దశరథ్, హిమబిందు, మండల పరిధిలోని తంగళ్లపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బి అనురాధ, ముట్పూర్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి, లాలాపేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రమేష్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారని ఎంఈవో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు పలువురు అధికారులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన రోడ్డు నిర్మాణంకై కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్తా

- జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్
- శ్రీశైలం హైవే నుండి లేమూర్, తిమ్మాపూర్, రాచులూరు బైరాగిగూడలకు రోడ్డు వేయాలని వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): కందుకూరు మండలం లేమూర్, తిమ్మాపూర్,రాచులూరు, బైరాగిగూడ గ్రామాలకు రోడ్డు నిర్మాణం విషయాన్ని కేంద్ర మంత్రులు గంగాపురం కిషన్‌రెడ్డి, నితిన్‌గడ్కరీలకు దృష్టికి తీసుకెళ్తానని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్, నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ హామి ఇచ్చారు. బుధవారం కందుకూరు మండలం లేమూరు, తిమ్మాపూర్,బైరాగిగూడ, రాచూలూరు గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు శ్రీరాములును మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. శ్రీశైలం జాతీయ రహదారి అవేర్ మాధవన్‌జీ హస్పిటల్ నుండి లేమూర్, తిమ్మాపూర్, రాచులూరు, బైరాగిగూడ గ్రామాలకు సులభంగా చేరడానికి నూతన రోడ్డు నిర్మాణంతో పాటు అటవి శాఖ అధికారులతో అనుమతి విచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈసందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... త్వరలో రోడ్డు పనులు అయ్యే విధంగా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి,నితిన్ గడ్కరీల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ డైరీ ఫామ్ కన్వీనర్ టీ.జగదీశ్వర్‌రెడ్డి,బీజేపీ నాయకులు బండ అంజనేయులు, ఎడ్ల వెంకటేష్, పలుస శివప్రసాద్, గంగపుత్ర మహేష్, బీజేవైం నాయకులు పి.శివ, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకం

## - రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): గ్రామపంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి అన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఎస్.కె రావ్ ఆడిటోరియంలో బుధవారం 19 రాష్ట్రాలకు చెందిన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్ సీనియర్ కన్సల్టెంట్స్‌తో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ద్వారా గ్రామపంచాయతీకి ఉన్న వివిధ అధికారాలు, వినియోగాల గురించి సమావేశంలో వివరించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ద్వారా సొంత ఆదాయ వనరుల పెంపులో భాగంగా ఇంటి పన్ను, వినోదపు పన్ను, వారాంతపు సంత, వృత్తి వ్యాపార లైసెన్సుల మంజూరి ద్వారా వచ్చే వివిధ ఆదాయ వనరుల వివరాలు, పన్నుల వసూలుకు తీసుకున్న జాగ్రత్తల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 64 మంది సీనియర్ కన్సల్టెంట్లు పాల్గొన్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి వెల్లడించారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో పాటు సొంత ఆదాయ వనరుల కూర్పు కూడా చాలా ముఖ్యమని తెలిపినట్లు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీల అభివృద్ధి పాలకవర్గం సమిష్టి కృషి, ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని, .తెలంగాణలో తాజా మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధికి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించిందని తదనుగుణంగానే రాష్ట్రానికి ఎన్నో జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులు అందాయని లక్ష్మీనర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్లు దిలీప్ కుమార్ పాల్, అంజన్ కుమార్ బాంజియా, అన్నా దొరై, అజిత్ కుమార్, ఆశాలత, ఉపేందర్,శ్రీనగర్, జమ్మూకాశ్మీర్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాల కన్సల్టెంట్లు పాల్గొన్నారని ఆయన వివరించారు.

# చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తిని కొనసాగిద్దాం : రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్



కందుకూర్, మేజర్‌న్యూస్( సెప్టెంబర్ 10): తెలంగాణ వీర వనిత రజకులు ఆరాధ్యదైవంగా భావించే చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన సమస్యలకై రజకులు పోరాడాలని తెలంగాణ రాష్ట్ర రజకాభివృద్ధి రజక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి సోమరాజు వెంకటేష్ అన్నారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మండల అధ్యక్షుడుఅక్కెనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.... ఆనాడు తెలంగాణలో రజాకారులను ఎదురించి పోరాడిన ధైర్యశీలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని అన్నారు. రజకులు ఆర్థిక, రాజకీయ, సామాజిక పరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజక విద్యార్థులకు ఉన్నత చదువుల ఫీజు రియంబర్స్ మెంట్ అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం యువతకు ఆర్థికంగా ఎదగాడానికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లేష్, నీల శ్రీనివాస్, కె.కుమార్, మండల నాయకులు బాల్‌రాజ్, కృష్ణ కుమార్, గణేష్, శ్రీనివాస్,శ్రీశైలం, సుధాకర్, గోపాల్, వెంకటేష్, రామచందర్, నరేష్, బీసీ సంక్షేమ మండల అధ్యక్షులు బండ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)ః ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగ మణికొండ మున్సిపల్‌లోని ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ప్రవేశపెట్టిన వ్యాసరచణ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గె లిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా ముత్యాలు, నాయకులు బషీర్, పెంటారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెల్లించిన సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్‌తో పాటు కార్మికులు బుధవారం చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశంను సన్మానించారు. అనేక పోరాటలు, ఉద్యమాల తర్వాత తమ హక్కులను సాధించుకోవడం సంతోషంగా ఉందని కార్మికులు తెలిపారు. యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు గంగారం, నరేష్, దస్తగిరి, జనార్దన్, వెంకటయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులకు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సత్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):జల్ పల్లి మున్సిపల్ అధికారులను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో జల్ పల్లి మున్సిపల్ తరఫున పారిశుద్ధ్యం, లైటింగ్ తదితర సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నందుకు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి కళ్లెం నిరంజన్ రెడ్డి బృందం మంగళవారం జల్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి జి వెంకటనారాయణ, మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ను కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం బాలాపూర్ గణేష్ లడ్డు ప్రసాదాన్ని బహూకరించారు.

## వెంకటేశ్వర నగర్ కాలనీలో డ్రైనేజీ పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో డ్రైనేజీ 8 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో భూగర్భ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ నాగేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీల సంక్షేమానికి కృషి...

### ... ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు - చైర్మన్ దీపక్ జాన్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. బుధవారం మేడ్చల్%-%మల్కాజిగిరి కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు, ప్రజలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దీపక్ జాన్ మాట్లాడుతూ, "క్రైస్తవుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తోంది. వారు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష" అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని క్రైస్తవులను సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు. కమ్యూనిటీ హాళ్లు, చర్చిల నిర్మాణానికి దాఖలైన దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. క్రైస్తవ స్మశాన వాటికల కోసం భూమి కేటాయింపులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. విద్యా%-%ఉపాధి రంగంలో క్రిస్టియన్లు మరింత రాణించాలని, అందరూ ఐకమత్యంతో మెలిగి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. క్రిస్టియన్లపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) రాధిక గుప్తా మాట్లాడుతూ, "క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు అందజేస్తాం" అని తెలిపారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి జి. కాంతమ్మ, పాస్టర్లు, క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే రాజమార్గం...

### 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి :మోమిన్ పేట్ సి ఐ.జి.వెంకట్



మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):ఈనెల 13 న జాతీయ లోక్ అదాలత్ దినోత్సవం ను పురస్కరించు కొని అన్ని జాతీయ న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో రాజీతో సమ స్యను పరిష్కరిం చుకోవాలని మోమిన్ పేట్ సీఐ జి.వెంకట్ అన్నారు. మంగళ వారం సీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... లోక్ అదాలత్ ను పురస్క రించుకొని భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్తి తగాదాలు మొదలగు అన్ని కే సులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. అన్ని రకాల క్రిమినల్ మరియు సివిల్ కేసులను జాతీయ లోక్ అదాలత్ నందు, ఇరువర్గాల క క్షిదారులు, అంగీకార యోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు అన్నారు. మోమిన్ పేటసర్కిల్ పరిధిలోనీ ప్రజలులోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ మార్గాన్ని అనుసరిస్తూసమస్యకు పరిష్కారము,పొందవచ్చున్నారు.

# వీర వనిత ఐలమ్మ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్లపై పోరాడుదాం...

- ధైర్యానికి ఆత్మగౌరానికి నిదర్శనం చాకలి ఐలమ్మ
- ఒక్క ఐలమ్మ స్ఫూర్తి వందలాది మహిళల శక్తి
- జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్
- బీసీ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మకు ఘననివాళ్లు

తాండూరు, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 10):తెలంగాణ సాయుధ పోరాటంలో జమీందారుల అనుచరులకు ఎదురోడి రైతంగం మహిళలకు ధైర్యాన్ని నూరిపోసిన దీరవనిత అని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తాండూరు పట్టణంలో వారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ .....చాకలి ఐలమ్మ ఆత్మవిశ్వాసం ఈనాటి బీసీ సమాజానికి దారి చూపుతోందని ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే బీసీలకు రాజకీయ ఆర్థిక సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆనాడు పేద చాకలి కుటుంబంలో జన్మించిన ఐలమ్మ జమీందారుల దౌర్జన్యానికి వ్యతిరేకంగా తిరగబడి తెలంగాణ రైతాంగ పోరాటానికి మార్గదర్శకురాలిగా నిలిచారని ఆమె ధైరసాసాలు అనేకమందికి ప్రేరణగా మారి సమానత్వం సామాజిక న్యాయం కోసం ఉద్యమానికి దిశ చుపాయని చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేడు



బీసీ సమాజం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్లను అమలుకై పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు.అదేవిధంగా చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ట్యాంక్ బండ్ పై ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్, బీసీ సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్ ,బిసి సంఘం యువ నాయకులు రాము ముదిరాజ్, మంతటి రాజు ,నాయీ అనిల్ కుమార్ ,చాకలి బిచప్ప, ప్రభాకర్ గౌడ్ ,శ్రీనివాస్ ,విగ్నేష్ ,హరికృష్ణ ,మల్లేష్, వివేక్ దాస్, పాల్గొని చాకలి ఇల్లమ్మ విగ్రహనికి నివాళులు అర్పించారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):కాంగ్రెస్ హయాంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరుగుతుందని రాంనగర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని రాంనగర్ లో త్రాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నూతన బోరు మోటర్, పైపులు అందించి సమస్యను పరిష్కరించారనీ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ప్రతి ఒక్క కుటుంబానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరుణ్, స్థానిక నాయకులు సాయికుమార్, కిష్టయ్య నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ కార్యాలయంను ప్రారంభించిన మాజీ ఎమ్మేలే మెతుకు ఆనంద్



మర్పల్లి మేజర్న్యూస్ ( సెప్టెంబర్ 10)మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్యస్ పార్టీ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే మెతకు ఆనంద్ బుధవారము ప్రారంబించాడు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కారం కొరకు పార్టీ కార్యాలయంలో మార్టీ కార్యకర్తలు ఎప్పుడు అందుబాటులో ఉంటారనీ ఎవ్వరికి ఏమిసమస్యలున్న బిఆర్యస్ పారీ టపరిష్కార దిశగా పని చేస్తుందనీ ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభూత్వం కనీసం రైతులకు సమయంలో యూరియా పంపిణి చేయడంలో పూర్తి గా విఫలమైయిందనీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్యస్ పార్టీనాయకులు ,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్సాపూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 10): కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్ మాట్లాడుతూ తెలంగాణ తొలి భూ పోరాట, వీరవనిత, నిరంకుశత్వం, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఐలమ్మ పాత్ర మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మొగులయ్య, చాకలి నాగప్ప, రజక సంఘం అధ్యక్షుడు కృష్ణ, అశోక్, భాగ్యలక్ష్మి, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి కార్యక్రమం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్,సుధీర్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్ , జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికి స్ఫూర్తిదాయకం ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము





ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10 ): చాకలి ఐలమ్మ పోరాటపాటిమ నేటికి స్ఫూర్తిదాయకమని, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యమని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగలు పట్టణంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ని చాకలి ఐలమ్మ విగ్రహం ఎదుట రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి, ఎంపీడీవో కుసుమ మాధురి, చెంచు సంఘం రాష్ట్ర నాయకులు మంగ్లీ రాములు, రజక సంఘం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాము మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పేరు చిరస్మరణీయమైందని, పెత్తందారి అణచివేతకు వ్యతిరేకంగా ఆమె నిర్భయంగా పోరాడి, సమాజంలో అణగారిన వర్గాలకు ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సాహసంతో పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, మహిళ శక్తికే ప్రత్యేకగా నిలిచారని కొనియాడారు. ఐలమ్మ చూపిన మార్గమే నేటి తరాలకు మార్గదర్శకమని, ఆమె స్ఫూర్తి వల్లే తెలంగాణ ప్రజలు న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాటం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు అయోధ్య,జగన్, అంజయ్య, నరసింహ, రమేష్ కృష్ణయ్య, రాములు, లింగం, యాదయ్య, శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ చందు నాయక్, అంజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్‌ను మార్చాలి

## – ఉప తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన తంగళ్లపల్లి రైతులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): తమ గ్రామంలోని పచ్చని వ్యవసాయ పొలాల మీదుగా నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు మార్కింగ్‌ను మార్చాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని తంగళ్లపల్లి రైతులు ఉప తహశీల్దార్ రాకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి గ్రామ రైతులు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న చెరువు కింద దాదాపు 100 ఎకరాల వరకు వ్యవసాయ పొలం ఉంటుందని, అలాగే ఊరికి దగ్గరగా పెద్ద వాగు ఉండడంతో తమ పొలాలకు నీటి వసతి పుష్కలంగా ఉందని, దీంతో తామందరం సంవత్సరానికి రెండు పంటలు సాగు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. రిజినల్ రింగ్ రోడ్డు తమ పంట పొలాల నుంచి నిర్మాణం చేయడం జరుగుతుందని తమ పొలాల సర్వేనెంబర్లు ప్రకటించారని, దీనివల్ల గ్రామంలోని చాలా మంది రైతులు రిజినల్ రింగ్ రోడ్డు కోసం దాదాపు 200 ఎకరాల భూములను, 150 కుటుంబాలు కోల్పోవలసి వస్తుందని, వ్యవసాయమే జీవనాధరంగా బ్రతుకుతున్న తమ జీవితాలు రోడ్డును పడుతాయని, తమ కుటుంబాలకు భవిష్యత్తు లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవితాలను దృష్టిలో పెట్టుకొని అధికారులు రిజినల్ రింగ్ రోడ్డును పచ్చని పంట పొలాల నుంచి కాకుండా, గతంలో వేసిన మార్కింగ్ ఆధారరంగా చేస్తే, తమ గ్రామానికి చెందిన ఏ ఒక్క రైతు పట్టాభూమి పోదని, కేవలం ప్రభుత్వ బంజరు భూముల మీదుగా రీజినల్ రింగ్ రోడ్డు పోతుందని తంగళ్లపల్లి గ్రామ రైతులు తెలిపారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మైపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, పి రవీందర్‌రెడ్డి, జంగయ్య, మల్లేష్, హనుమంత్, లక్ష్మయ్య, అంజనేయులు గౌడ్, రాములు, కె శేఖర్, జి వేంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నేడు మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కార కార్యక్రమం

### ముఖ్య అతిధిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

### : వివరాలు వెల్లడించిన ఎంఇఓ సర్ధార్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10):మాడ్గుల మండలంలో ఉత్తమ సేవలందించిన ఉపా. ద్యాయినీ, ఉపా. ద్యా యులకు గురువారం సత్కార కార్యక్రమాన్ని నిర్వహిం చనున్నట్లు మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ తెలిపారు. మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధ్యాహ్నం 1-05 గంటలకు ప్రారంభమయ్యే సత్కార కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అ తి ,ది గా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి నిర్వహించనున్న సత్కార కార్యక్రమాన్ని బుధవారం ఎంఇఓ వివరిస్తూ ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల విద్యాభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పదోన్నతిపై బదిలీ అయిన వైస్ ప్రిన్సిపాల్‌కు ఆత్మీయ వీడ్కోలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు10): ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో వైస్ ప్రిన్సిపాల్ గా సేవలందించిన డాక్టర్ చందన ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్ పల్లికి బదిలీ ఐన సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఫర్హాత్ నాజ్నీన్ అధ్వర్యం లోఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జహెదా బేగం సమన్వయకర్తగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. మనతో కలిసి కష్టపడి పనిచేసిన సహచరురాలు పదోన్నతితో బదిలీ అవుతున్న ఈ సందర్భంలో మనసు బరువెక్కుతోందనీ, ఆమె కృషి, నిజాయితీ, నిబద్ధత ఎల్లప్పుడూ మనందరికీ ప్రేరణగా నిలిచాయనీ. ఆమె స్వయం కృషితో ఈ స్థాయికి చేరుకోవడం మా అందరికీ గర్వకారణం అనీ, చిన్న వయసులోనే అత్యున్నత పదోన్నతిని సాధించిన ఆమెను చూసి గర్వపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంలో డాక్టర్ చందన మాట్లాడుతూ ..ఈ కళాశాల నాకు ఎంతో ఇచ్చింది. చిన్ననాటి నుంచి అమ్మ నాన్నల ప్రేరణతో, ఎంత కష్టపడి ఈ స్థాయికి వచ్చానో చెప్పుకుంటూ, నా విజ యాలలో మా ప్రిన్సిపాల్ , సహచరులు, విద్యార్థుల పాత్ర ఎంతో ఉంది అని భావోద్వేగంతో పంచుకున్నారు. పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ ఆమె అందరికీ ఎంతో ప్రియమైన వారై నారని, భవిష్యత్తులో ఇంకా ఎన్నో పదోన్నతులు, విజయాలు ఆమె దారిలో రావా లని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామనీ, వీడ్కోలు బాధాకరంగా ఉందనీ కళాశాల సహచరులు మాత్రమే కాదు, విద్యార్థులు కూడా కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ శ్రీహరి రెడ్డి , ఎసిఓ శ్రీదేవి, డా గోపాల్, చెన్నోజీ,డాక్టర్ ఉపేందర్, నరేందరెడ్డి, రవళిక, కుమార్, సునీత, సన్నీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 10): మహేశ్వరం మండలంలోని అమీర్‌పెట్ గ్రామంలో తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనీత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేపి ఘన నివాళులు అర్పించారు. ఈ ఆకర్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి, అమిర్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ బస్వా శ్రీశైలం గౌడ్ , పోతుల నర్సింగ్ పటేల్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్

బస్వా యాదయ్య చెనయ్య, చాకలి యాదయ్య,బసవ యాదయ్య, ఎర్ర నవీన్ కుమార్,నిగోలా బాలరాజ్ బ్యాగరి రాజు, రజక సంఘం అధ్యక్షులు చాకలి చెన్నయ్య, చాకలి సత్తయ్య, చాకలి రామచంద్రి, చాకలి బిక్షపతి, చాకలి శ్రీను, చాకలి మహేష్, చాకలి రవి, అనిల్ కుమార్, చాకలి బాలకృష్ణ రజకులు చాకలి సామయ్య చాకలి జంగయ్య,చాకలి ప్రభు, చాకలి మహేష్ ,చాకలి అంజయ్య, తదిరులు పాల్గొన్నారు

## వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత ఐలమ్మ

### సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ దేశ్‌ముఖ్ విస్నూర్ రాంచంద్రారెడ్డి అనే భూస్వామికి వ్యతిరేకంగా తన భూమిని రక్షించుకోవడం కోసం ఐలమ్మ పోరాడిందన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం 1946 నుంచి 1951 వరకు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోకీలక భూమిక పోషించిందని అన్నారు. తన సొంత ఇంటినే కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంగా మార్చి ప్రజలకు చైతన్యం కలిగించిందన్నారు. కుల, మతాలకు అతీతంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని కులం, మతం రంగు పులిమి బీజేపీ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వారి రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. ఐలమ్మ ఇచ్చిన స్ఫూర్తితో స్ఫూర్తితో పార్టీ శ్రేణులు ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు సిలివేరు రాజు, ఆవుల యాదయ్య, నాయకులు కాళ్ల జంగయ్య, బక్కతట్ల ఐలయ్య, ఒగ్గు ప్రభాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటీసీ, జడ్పీటీసీ ఓటర్ల తుది జాబితా ప్రదర్శన



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): ఎంపిటీసీ, జడ్పీటీసీ ఓటర్ల తుది జాబితాను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు ఎంపిడివో లక్ష్మీ అనురాధ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఎంపిటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాబితా, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితాను గతంలోనే అన్ని గ్రామ పంచాయితీలలో ప్రదర్శించడం జరిగిందని, ప్రస్తుతం తుది జాబితాను కూడా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ప్రదర్శించడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపివో విజయ్‌కుమార్ పాల్, సూపరిడెంట్ గణపతి పంచాయితీ కార్యద ర్శి సురేఖతో పాటు ఇతర గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపే లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలి



- డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
- పుట్టపహాడ్ నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుట్టపహాడ్ లో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షునిగా కుర్మయ్య, ఉపాధ్యక్షునిగా సర్వర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్ గౌడ్, యూత్ అధ్యక్షునిగా రాఘవేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకు వెళుతూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మండల నాయకులు హరినాథ్ రెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యం..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ ( అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ అండ్ ఇన్ సొసైటీ ) పథకాన్ని అమలులోకి తెచ్చింది దేశంలో ఉన్న ప్రతి మహిళ అక్షరజ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు.ఈ పథకాన్ని విద్యాశాఖ,సెర్ప్ ఉమ్మడి భాగస్వామ్యంతో ఈ పథకాన్ని కొనసాగించడం జరుగుతుంది అన్నారు. సామాజిక సాధికారతలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువురాని వారందరిని చదవడం, రాయడం నేర్పించడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయి వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విలేజ్ రిసోర్స్ పర్సన్స్ గా తుప్పలి ఆనంద్ కుమార్, దేవుల, పర్వతపురం ఆంజనేయులు శిక్షణ ఇవ్వడం జరిగింది. స్వచ్ఛందంగా వాలంటీర్లుగా సంతోష, నర్సమ్మ, లక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మి, అనురాధ, లలిత, పద్మమ్మ, ప్రమీల, అనురాధ, తిరుపతమ్మ ముందుకు రావడం జరిగింది.

## రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఫోరం నూతన పదవులు

- ప్రధాన కార్యదర్శిగా బొమ్మలపల్లి నర్సింలు యాదవ్
- సన్మానించిన మంత్రి తుమ్మల, వజ్రేష్ యాదవ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 10): తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్‌ల ఫోరం పదవులను మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నిజాంబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్యక్షుడిగా, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ప్రధాన కార్యదర్శిగా, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌లు ఏకగ్రీవంగా మద్దతు తెలపడం విశేషం. అనంతరం నూతనంగా ఎన్నికైన ఫోరం సభ్యులను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

### యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాష్



పూడూర్ ,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10): పేదలంతా ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ అన్నారు.గురువారం మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో శ్రీ సాయి డెంటల్ కాలేజ్,జనరల్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్లు ప్రజలకు పలు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేయడం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణంలో వచ్చిన మార్పులతో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దోమ కాటుతో జలుబు దగ్గు డెంగ్యూ టైఫాయిడ్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా గ్రామంలో పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించే విధంగా వైద్య సేవలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరసింహులు గౌడ్ కుమార్ రాజశేఖర్ పంచాయతీ కార్యదర్శి సిసి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారపల్లిలో వీధి కుక్కల బెడదపై కమిషనర్‌కు వినతిపత్రం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి ప్రాంతంలో వీధి కుక్కల బెడద రోజు రోజుకీ తీవ్రమవుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహిళలు, చిన్నపిల్లలు బయటకు వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు బుధవారం కమిషనర్ నిత్యానందకు వినతిపత్రం అందజేశారు. నారపల్లి 14, 15, 16, 17వ వార్డుల పరిధిలో వీధికుక్కలు స్వేచ్ఛగా సంచరిస్తూ ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయని, ఎప్పుడు ఎక్కడ కాటు వేస్తాయోనన్న భయంలో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా వెనుకాడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. ఈ సమస్యపై తక్షణమే స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి కాలనీ కమిటీ సభ్యులు దేశం వినయ్ కుమార్ గౌడ్, పల్లె బిక్షపతి గౌడ్, అన్వర్ అలీ ఖాన్, 15వ వార్డు నాయకులు బింగి సురేష్ గౌడ్, చరణ్, 16వ వార్డు నాయకులు మహమ్మద్ రఫీక్, మోటువల్లి వెంకటేష్, నాగునూర్ జగదీష్, మహమ్మద్ ఆజం, కృష్ణమూర్తి, 17వ వార్డు నాయకులు కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజిలి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

- మోమిన్ పేట్ ఎక్సైజ్ సీఐ వాసుదేవుడు - గంజాయి, మత్తు పదార్థాల అవగాహన కార్యక్రమం



మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): మత్తు పదార్థాలకు ప్రజల దూరంగా ఉండాలని మోమిన్ పేట్ ఎక్సైజ్ సీఐ వాసుదేవుడు సూచించారు.మోమిన్ పేట్ ఎస్ ఎస్ ఓ టీమ్ ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సహకారంతో మంగళవారం, మోమిన్ పెట్ మండల కేంద్రంలో ఎస్.సి కాలనీలో గంజాయి మరియు మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... “గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరమన్నారు. ఒక వ్యక్తి మాత్రమే కాదు, కుటుంబం మరియు సమాజం మొత్తాన్ని దెబ్బతీసే స్థాయికి మత్తు వ్యసనాలు దారితీస్తాయని సూచించారు.అందువల్ల ప్రతి ఒక్కరూ ‘ డ్రగ్స్ గంజాయి ’ అనే నినాదాన్నికి జీవితంలో దూరం ఉండాలని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు, మత్తు వ్యసనాల నుండి దూరంగా ఉండే మార్గాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.ఎవరైనా అక్రమంగా గంజాయి లేదా మత్తు పదార్థాల రవాణా, విక్రయం గమనించిన వెంటనే ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ శాఖ లేదా సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.యువత భవిష్యత్తు రక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రేఖ, సిబ్బంది, యువకులు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ సివిల్ సప్లై మండల స్టాక్ పాయింట్‌ను సందర్శించిన ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని పౌరసరఫరాల సంస్థ మండల స్టాక్ పాయింట్ ను కమిషన్ సభ్యులు భారతి, శారద, ఆనంద్ లతో కలిసి రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శ్రీనివాస్, పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, ఫుడ్ సెక్యూరిటీ అధికారి జగన్నాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ యువతకు ఆదర్శం

సమానత్వం కోసం త్యాగం చేసిన వీరనారి - అదనపు కలెక్టర్ రాధిక గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 10): సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ యువతకు ఆదర్శమని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బీ హరిప్రియ, కుల సంఘాల ప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధిక గుప్తా మాట్లాడుతూ, “చాకలి ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా సమాజమంతటికీ స్ఫూర్తి. సమానత్వం కోసం తన జీవితాన్ని అర్పించారు. ఐలమ్మ ధైర్యసాహసాలు యువతకు మార్గదర్శకం కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి ఝూన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

## కుల్కచర్ల మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిదని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. కుల్కచర్ల మండలానికి చెందిన 22మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఒక్కరిని బుధవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు శాలవాలు కప్పి జ్ఞాపికలను అందజేసి మాట్లాడారు. సమాజంలో విద్యార్థులను తీర్చిద్దిదడంలో ఉపాధ్యాల పాత్ర కీలకం అన్నారు. విద్యతో పాటు విలువలు, ఆటల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజెప్పే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఎంఈఓ హబీబ్ అహ్మద్, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, గౌరవాధ్యక్షుడు నరసింహులు, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, భరత్ రెడ్డి, జంగయ్య ముదిరాజ్, కొమ్ము శ్రీనివాస్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం - శామీర్‌పేట సీఐ శ్రీనాథ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): "రాజీ మార్గమే రాజమార్గం" అని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ లలో ప్రజలు చురుకుగా పాల్గొని లబ్ధి పొందాలని బుధవారం ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సీఐ శ్రీనాథ్ మాట్లాడుతూ... "ప్రతి ఒక్కరి జీవితంలో పొరపాట్లు జరిగే అవకాశం ఉంది. తెలియక, ఆవేశంలో లేదా అనుకోకుండా జరిగే వివాదాలకు లోక్ అదాలత్ ఉత్తమ పరిష్కారం. ఇది ప్రజలకు దగ్గరగా ఉండే సులభమైన, న్యాయమైన వేదిక. ఖర్చుల్లేకుండా, త్వరితగతిన కేసులను పరిష్కరించుకునే అవకాశం ఇక్కడ ఉంటుంది" అని వివరించారు.

లోక్ అదాలత్ వల్ల సమాజంలో శాంతి, సఖ్యత నెలకొంటుందని ఆయన స్పష్టం చేశారు. "ప్రజల సమయం, డబ్బు, శ్రమ ఆదా అవుతుంది. వివాదాలకు శాంతియుత పరిష్కారం లభిస్తుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

▶▶ సీఐటీయు జిల్లా ప్రధానకార్యదర్శి చంద్రమోహన్ ▶▶ కందుకూరులో అంగన్వాడీ ప్రాజెక్ట్ మహాసభ




కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): అంగన్‌వాడీ టీచర్లు చాలిచాలని జీతాలతో అంగన్వాడీ సెంటర్లను నడుపుతున్నారని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా సీఐటీయు ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్ల ప్రాజెక్ట్ మహసభ కందుకూరు మండల కేంద్రంలో సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చంద్రమోహన్, జిల్లా మహిళా కన్వీనర్ కవితలు పాల్గొని మాట్లాడుతూ... ప్రభుత్వం పీఎం విద్యను తీసుకవచ్చి అంగన్‌వాడీ సెంటర్లను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం శ్రీవిద్యను అంగన్‌వాడీ సెంటర్లకు అప్పజెప్పాలని, విద్యా బోధన బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ ర ద్దు చేయాలని,ఒకే అన్‌లైన్ యాప్ ఉండాలన్నారు. సెల్ ఫోన్లు ఇచ్చి పనిచేయాలని ఆదేశిస్తున్నారని, 5 జీతో కూడిన నెట్‌వర్క్ మొబైల్ ఫోన్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పెట్టిన కనీసం వేతనం 18 వేల రూపాయలని ఇవ్వాలని ఐసీడీఎ మంత్రి హామీ ప్రకారం సమ్మెలో ఉన్న 24 వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బెనిఫిట్స్ జీవో నెంబర్ 8ని సవరించాలని,పెంచిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలన్నారు. మూడు నెలల ఏరియర్స్ రిటైర్మెంట్ అయిన వాళ్లకు కనీసం పది నెలల సీబీఈ బకాయిలు వెంటనేచెల్లించాలని డిమాండ్ చేవారు. అంగన్‌వాడీ టీచర్లు,ఆయాల పోస్టులు వెంటనే భర్తి చేయాలని కోరారు. ప్రాజెక్ట్ అధ్యక్షరాలు లక్ష్మీ, ప్రధానకార్యదర్శి సుమతి, కోశాధికారి తేజ, ఉపాధ్యక్షురాలు యశోధ, మంజుల, రాధిక లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీబీటి మండల నాయకులు శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ,పుష్పలత, సరస్వతి,శోభ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కమిషన్ చైర్మన్ కు స్వాగతం పలికిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): వికారాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలే శ్రీనివాస్ రెడ్డి మరియు సభ్యులు మూల కుంట భారతి, రంగినేని శారద, ఓరు గంటి ఆనంద్ లకు బుధవారం వికారాబాద్ జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఎస్ ఓ సుదర్శన్, డి ఇ ఓ రేణుకా దేవి, డి యం అండ్ ఎచ్ ఓ లలితా దేవి, డి డబ్ల్యూ ఓ కృష్ణ వేణి, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి,డీలర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టు రఘును పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి





కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కేశంపేట సాక్షి జర్నలిస్టు రఘును బుధవారం ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన రఘు ఎడమ చేయికి షాద్‌నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రిల్లో వైద్యులు సర్జరీ నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. బయట తిరిగే సమయాల్లో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రఘుకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ నాయకులు తాంద్ర విష్ణువర్ధన్‌రెడ్డి, రాంచందర్‌నాయక్, భూపాల్‌రెడ్డి, దినేష్‌సాగర్, వెంకట్‌లు పాల్గొన్నారు.

రఘుకు అండగా ఉంటాం– టిడబ్లూజెఎఫ్ నాయకులు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు రఘుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఖాజాపాష, రాఘవేందర్‌గౌడ్, రంగనాథ్‌లు అన్నారు. బుగ్గారెడ్డి ఆసుపత్రిలో రఘును వారు పరామర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అవసరమైన సమయాల్లో ఉచితంగా మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. రఘును ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నరసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి



గండిపేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి , మాజీ ఎం.పి.టి.సి.సంతోష్ ముదిరాజ్ , మాజీ వార్డు మెంబర్ రవికాంత్ రెడ్డి తదితరులు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి..

**- రాజీ మార్గమే-రాజమార్గం - చన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి**



పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించుకునేందుకు ఈనెల 13న జరిగే లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న కేసులను సామరస్య పూర్వకంగా పరిష్కరిం చుకునేందుకు న్యాయవ్యవస్థ అవకాశం కల్పిస్తుందని అన్నారు. భూవివాదాలు,క్రిమినల్,సివిల్, ట్రాఫిక్,డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో/ అనుకోకుండా జరిగే తప్పులను కోర్టు చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోకుండా ఇరువర్గాలురాజీ చేసుకునేందుకు మంచి అవకాశం అని సూచించారు. కేసులలో ఇరుక్కుపోయి జీవితాలను నాశనం చేసుకోకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

### ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి : ఎస్బిఐ మేనేజర్ ధీలేశ్వర్ రావు




పూడూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని పూడూర్ ఎస్బిఐ మేనేజర్ ధీలేశ్వర్ రావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో ఆర్బిఐ బృందంతో కలిసి ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మీకు గోల్డ్ లేచింది/లక్కీ డ్రాలో లక్ష రూపాయలు గెలుపొందారని ఓటీపీ చెప్పమని ఎవరైనా ఫోన్ కాల్స్ చేస్తే బ్యాంకు, ఏటీఎం వివరాలు చెప్పొద్దని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు ఫోన్లు ఇవ్వరాదని తెలిపారు. రోజుకో కొత్త రకం ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయి కావున జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ నర్సింలు గౌడ్ కుమార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### యంనంపేట్‌లో ఘనంగా హనుమాన్ యూత్ వినాయక నిమజ్జన శోభాయాత్ర



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్‌లొ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమానికి ముందు వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల్లో డప్పులు, డీజేలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో యువత ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో వినాయకుడిని నిమజ్జనం కోసం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పత్తెపు రంజిత్ కుమార్, పత్తెపు కుమార్, సురేష్, పత్తెపు శ్రీహరి, పోశెట్టి, రమేష్, మహేష్, గణేష్, అనిల్, కిరణ్, తేజ, సాయి తేజ, చరణ్, రాజు, పత్తెపు రాజు, పత్తెపు భవ్య పత్తెపు లాస్య, పత్తిటపు రాజు, హనుమాన్ యూత్ సభ్యులు, స్థానిక యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 5క్వీంటళ్ళ రేషన్ బియ్యం పట్టివేత..

**కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పీడీఎస్ బియ్యం రవాణా చేసిన,నిల్వ చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం సమీపంలో కేశవులుకు చెందిన టాటా మ్యాజిక్ ఆటోలో కొంరెడ్డి పల్లికి చెందిన కె.బాలకృష్ణ అనే వ్యక్తి ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కుల్కచర్ల మండల కేంద్రానికి అక్రమంగా తరలిస్తుండగా అట్టి ఆటోని విశ్వసనీయ సమాచారంతో పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొంతమంది దళారులు ప్రజల దగ్గర నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి వ్యాపారస్తులకు ఎక్కువ ధరకు అమ్మడం జరుగుతుందని అలాంటి వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):కుల్కచర్ల మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర నారి మన రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాములు, కృష్ణయ్య, లక్ష్మయ్య, భీమయ్య, శ్రీనివాస్, రాజు, బాలయ్య, మహేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### నిషేధిత గుట్కా పాన్ మసాలా విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు.. : కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):ప్రభుత్వం నిషేధించిన గుట్కా, పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ హెచ్చరించారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని చౌరస్తాలో విశ్వసనీయ సమాచారం మేరకు పలు పాన్ షాప్ లలో సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. పాన్ షాప్ నిర్వాహకులు ఆరిఫ్, ఫయాజ్, మహేష్ ల దగ్గర నిషేదిత గుట్కా పాన్ మసాలాలు లభించడంతో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## చాకలి ఐలమ్మ ఆదర్శమూర్తి - సిపిఎం నేత చింతల యాదయ్య




ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్10) : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ప్రేరణనిచ్చిన అగ్నికణం చాకలి ఐలమ్మ అని సిపిఎం సీనియర్ నాయకుడు చింతల యాదయ్య అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎన్.సబిత ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు, ఆమె పోరాట గాథలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ విస్నూరు దొరను ధైర్యంగా ఎదురించిన ఐలమ్మ మట్టి మనుషులకు ఉద్యమ శక్తిని కలిగించిన ఆదర్శమూర్తి అని అన్నారు. ఆమె చూపిన మార్గం ఈ తరం నాయకులకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకురాలు చల్లగొండ అరుణ, కే.భారతి, జి.వాణి, పార్వతి, అలివేలు, మంగ, ప్రేమలత, మంజుల, గాంధారి వాణి, శాంతమ్మ, కళావతి, లక్ష్మణ్, ఎల్లమ్మ, యశోధ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంఈఓ హబీబ్ అహ్మద్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, మండల నాయకులు కృష్ణారెడ్డి, సత్యనారాయణ, భరత్ రెడ్డి, జంగయ్య ముదిరాజ్, కొమ్ము శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**- యజమాని, డ్రైవర్ల పై కేసు నమోదు - బషీరాబాద్ ఎస్ఐ నూమాన్ అలీ**



బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు బషీరాబాద్ ఎస్ఐ నూమాన్ అలీ తెలిపారు. బషీరాబాద్ మండలం పరిధిలో అర్ధ రాత్రి సుమారు 01:30 గంటల సమయంలో రెండు ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా తాండూర్ మండలం నుండి బషీరాబాద్ కి వస్తుండగా మార్గమధ్యలో కాశీంపూర్ గ్రామం వద్ద పెట్రోలింగ్ విధులలో ఉన్న బషీరాబాద్ పోలీస్ లు పట్టుకుని బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది అన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లను విచారించగా వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో అట్టి ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ లపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## అమ్మ చెరువును పరిశీలించిన అధికారులు



దౌల్తాబాద్ ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 10): మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో అమ్మ చెరువు ను అధికారులు పరిశీలించారు. అమ్మ చెరువు మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు కానుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మూడు టీఎంసీల వాటర్ స్టోరేజ్ పెరగనుంది,ఈ వాటర్ ఇక నిల్వ ఉండడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు ఈర్లపల్లి చెల్లాపూర్ సూరయపల్లి సాలింపూర్ చుట్టూ ఉన్నా తండాలల్లో పంటలు పుష్కలంగా పండించుకోవచ్చు అన్నారు. గ్రామ ప్రజలు ఆకట్టు పెంచడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో చీప్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి, ఎస్సీ శ్రీధర్ బాలాగురువయ్య, ఆర్వీ అసోసియేట్ కాల్సెంట్, నాయకులు మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్ ,జంగం వీరన్న, మాజీ సర్పంచ్ శరణయ్య,వెంకట్రాంరెడ్డి,వైస్ ఎంపిపి వెంకట్రాములు,మదవ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, శ్యామరెడ్డి, వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్లుజెఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

★ఆమనగల్లులో మహాసభల కరపత్రాలు ఆవిష్కరించిన టిడబ్లుజెఎఫ్ బ్లాక్ కమిటీ అధ్యక్షులు దర్వుల శంకర్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10):జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాజీలేని పోరు సల్పుతున్నట్లు ఆ సంఘం ఆమనగల్లు బ్లాక్ కమిటీ అధ్యక్షులు దర్వుల శంకర్ అన్నారు. ఈనెల 26న కందుకూరు మండలంలో నిర్వహించనున్న టిడబ్లుజెఎఫ్ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేసేలా జర్నలిస్టులంతా కృషిచేయాలని ఆయన కోరారు. ఈమేరకు టిడబ్లుజెఎఫ్ జిల్లా మహాసభలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలను బుధవారం ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో టిడబ్లుజెఎఫ్ రాష్ట్ర నాయకులు మసున ఆనంద్‌కుమార్, కోట్ల వెంకటేష్, మహాసభల సమన్వయకమిటీ కన్వీనర్ యూనూస్, నాయకులతో కలిసి అధ్యక్షులు శంకర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టిడబ్ల్యూజే ఫెడరేషన్ ముందుకు సాగుతున్నదన్నారు. ఈనెల 26వ తేదీన కందుకూరు మండల కేంద్రములోని శుభం గార్డెన్‌లో శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యే మహాసభలకు ఆమనగల్లు బ్లాక్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్ మండలాలకు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా పెద్ద సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టిడబ్లుజెఎఫ్ ఆమనగల్లు బ్లాక్ కమిటి గౌరవాధ్యక్షులు రాచాలపల్లి నర్సింహ్మ, సంఘం నేతలు చప్పిడి తిరుపతి, తూర్పు శ్రీను, రాచాలపల్లి రాజు, ఇమ్రాన్, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎన్ఐఎన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష

కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): నోశక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని జాతీయ పౌష్టికాహార పరిశోధన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, పాఠశాల విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ విద్యార్థులు రోజువారి ఆహారంలో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని, జింక్ ఫుడ్ వంటి ప్రాసెసింగ్ ఫుడ్ తీసుకోకుండా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోజు శారీరిక శ్రమ కోసం సాయంత్రం సమయాల్లో ఆటలు ఆడాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఎన్.ఐ.ఎన్ బృందం సభ్యులు వంశీకృష్ణ, సప్తదీప గోష్, జాన్వీ, కుజిత పొలకల, యంగ్ ఎర్త్




లీడర్స్ ప్రోగ్రాం రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత పది సంవత్సరాలుగా ఇవ్వని రేషన్ కార్డులు

- ప్రజాపాలనలో పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు - ఆనందంలో లబ్ధిదారులు



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(సెప్టెంబరు:9): మండల పరిధిలోని చెగిరెడీ గణ పూర్ లో కొత్త రేషన్ కార్డులు మంగళవారం నాడు పంపిణీ చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ జగన్ మోహన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ గొల్ల శివ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం పట్లోళ్ల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ పార్టీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వ లేదని గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు దక్కిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే మడమ తిప్పకుండా హామీని నెరవేర్చ తుందని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆనాడు గత పది సంవత్సరాలుగా పాలించిన కే సి ఆర్. ప్రతి పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇస్తామని ప్రజలను మోసంచేసిందని ఆయన గుర్తుచేశారు. మా ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతిగ్రామంలో ఏ ఒక్క ఇళ్లు లేకుండా ఉండాలని స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు ఆ ఘనత ఆయనకే దక్కుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, బిములు, జహంగీర్, యాదయ్య, ఇబ్రాహీం, మమ్ము, సాయులు, యాదగిరి, ఆంజనేయులు, గ్రామ డీలర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్ మండలంలో 34112 మంది ఓటర్లు

★ఎంపిటిసి, జడ్పిటిసి ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన ఎంపిడిఓ సుజాతనాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): కడ్తాల్ మండలంలోని 24 గ్రామపంచాయతిల పరిధిలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను బుధవారం ఎంపిడిఓ సుజాతనాయక్ విడుదల చేశారు. ఈసందర్భంగా మండలంలో మొత్తం ఓటర్లు 34112 మంది ఉండగా వారిలో 16621 మంది పురుష ఓటర్లు, 16621 మంది మహిళా ఓటర్లు, ఇద్దరు ఇతరులు ఉన్నట్లు ఆమె వెల్లడించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 60 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎంపిడిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### జిల్లా ఉత్తమ స్థాయిలో ఎంపికైన ఉపాధ్యాయునికి అభినందనలు



కందుకూరు, మేజర్‌న్యూస్( సెప్టెంబర్ 10): మండలంలోని నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు కృష్ణ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక అయ్యారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌శర్మ,ఎస్ఎల్‌టీఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎండి బషీర్, రికార్డు అసిస్టెంట్ హనుహోద్దీన్‌లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం

- వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం అందరికీ ఆదర్శం - విశ్రాంత ఎం. ఈ ఓ. పి. మహేందర్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:10): భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి విశ్రాంత ఎం. ఈ. ఓ. పి. మహేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ. 1939 నుండి 1948 వరకు జరిగిన సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన అమే బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిందని మహేందర్ తెలిపారు. దేశంలోనే ఒక చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పాత్ర కీలకమైనది అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పండించిన పంట లను పన్నుల పేరిట పండిన పంట లను కోసుకునెందుకు వచ్చిన దొరలను వెంటాడి తరిమికొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

–సిఐటీయు మండల కార్యదర్శి ఆర్ గోపాల్





కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐటీయు మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపాల్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ పోరాటం చేసిందని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాయికంటి రామస్వామి, చేవెళ్ల కృష్ణయ్య, ఆశన్నోల్ల అంజయ్య, చిన్నస్వామి, ఈరమొల్ల రాములు, చేవెళ్ల శ్రీనివాస్, ఈరమొల్ల శివలింగం, హరిశంకర్, అశోక్, రాజు, నవీన్, నర్సింలు, శివ, ఉమ్మెంత్యాల మల్లేష్, మహేశ్, ధర్మసమాజ్‌పార్టీ నాయకులు డప్పు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 10): గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మహాదేవ్‌పూర్ చెరువుకట్టపై జరిగింది. స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ కథనం మేరకు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాలోని బల్లికురువ మండల పరిధిలోని కొప్పరపాలెంకు చెందిన కుంచాల రఘువీర్ (35) రెండు సంవత్సరాల క్రితం బ్రతుకుదెరువు కోసం షాద్‌నగర్‌కు వచ్చాడు. షాద్‌నగర్ చుట్టు పక్కల మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం కొందుర్గు మండల పరిధిలోని రేగడి చిల్కమర్రిలో మేస్త్రీ పనుల చేశారు. మధ్యాహ్నం సమయంలో మరో పని మాట్లాడుకునేందుకు కొందుర్గుకు బైక్‌పై బయలు దేరాడు. మార్గ మధ్యలో మహాదేవ్‌పూర్ చెరువు కట్టపైకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడిక్కడే రఘువీర్ మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. మృతుడి బావ వల్లెపు కళ్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.

## పెద్ద ఎలికిచేర్లలో మేకల దొంగలపై కేసు నమోదు

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:10): పెద్ద ఎలికిచెర్ల గ్రామానికి చెందిన ఎన్మంగండ్ల వెంకటయ్య గ్రామ శివారులో ఈ దే గ్రామానికి చెందిన జలీల్ అనే వ్యక్తి పొలమును కౌలుకు తీసుకుని వ్యవసాయంతో పాటు 60 మేకలను మేపుకుంటు కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు అయితే మంగళవారం నాడు రాత్రి సమయంలో మేకలను సేడ్డూ లో కి పంపించి ఎప్పటి లాగా ఇంటికి వెళ్లిపోయి తిరిగి ఈ రోజు ఉదయం 5 గంటలకు మేకల సేడ్ లో కి వెళ్ళి చూడగా 30 మేకలు కనబడుటలేదు అని ఆయన అవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ పక్కల గ్రామాల లో వెతికి వెతికి న ఎంతకు దొరకకపోవడంతో చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ లో ఈ రోజు పిర్యాదు చేశారు. ఈ ట్టి పిర్యాదు పై ఎస్ ఐ కే. విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్



యాలాల మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 10) మండలం కేంద్రం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ దేవనూర్ శివకుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ....సన్న రకం వద్ద రబ్బీ 24-25 సిఎంఆర్ కింద ఖరీదు చేసిన ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న 500 రూపాయలు బోనస్ మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికి వరకు ఇవ్వకపోవడం శోచనీయాం రైతులకు లాగోడి సీజన్ కాబట్టి త్వరలో ఇస్తానన్న డబ్బులు వెంటనే రిలీజ్ చేయాలి.రాబోయే రెండు నెలల్లో 25-25 సంబంధించిన ఖరీప్ సీజన్ రాబోతుంది.రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ శ్రీ నరేంద్ర మోడీ కేంద్ర సర్కార్ మద్దతు ధర 89 పెందడం జరిగింది.కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 500 బోనస్ వెంటనే రైతుల ఖాతాలోకి వేయాలి.లేనిచో భారతీయ జనతా పార్టీ రైతులకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమం చేయాల్సి వస్తుంది.

గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలో 2006-2007 సంవత్సర కాలం లో ఎరువుల కొరత ఏర్పడడం జరిగింది.అప్పుడు రంగారెడ్డి జిల్లా లో ఒకే ఒక్క చైర్మన్ యాలాల పిఎసిఎస్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బాధ్యతలు చేపట్టడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల కొరత ఉన్న యాలాల మండల రైతులకు ఎలాంటి కొరత ఉండకూడదని ఉద్దేశంతో 43 లారీల ఎదువులను రైతులకు సొసైటీ ద్వారా సప్లై చేయడం జరిగింది.అప్పుడు కూడా ఒక్క పాస్ బుక్ కు రెండు ఎరువులు బస్తాల నిబంధన ఉన్నా కూడా రైతులకు సరిపడా ఎరువులను ఇవ్వడం. జరిగింది అన్నారు,గతంలో తెలుగుదేశంలో పార్టీలో ఉన్న సిద్రాల శ్రీనివాస్ జెడ్పి సభ్యులుగా ఉండి జిల్లా పరిషత్ సమావేశంలో మండలంలో ఎరువులు పక్క దారి పట్టాయని సభలో లేవనేతడం జరగింది. అందులో భాగంగానే రైతులతో విజిలెన్స్ అధికారులతో ఎంక్వయిరీ చేయించడం జరిగింది.విజిలెన్స్ వారు పక్కదారి పట్టినట్టు ఎలాంటి ఆధారాలు లభ్యమవ్వలేదు అందులో భాగంగానే వాళ్లు చైర్మెన్ ని ప్రశ్నించినప్పుడు మీరు ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని మాకు ఆరోపణలు ఆధారాలు లభ్యమవ్వలేదు అని విజిలెన్స్ అధికారులు తేల్చి చెప్పడం జరిగింది.గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఉన్న కూడా భారతీయ జనతా పార్టీ జిల్లాలో ఒకే (ఒక్క అభ్యర్థిగా ఉన్నా కూడా 43 లారీల ఎరువును ఇవ్వడం జరిగింది మరి ప్రస్తుతం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా అధికారంలో ఉండి కూడా రైతులకు ఎరువులు అందించలేకపోయారు.అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రమ్యనాయక్ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య ఏదైనా ఆత్మహత్య పరిష్కారం కాదు : ప్రొఫెసర్ డా. అనురాగ్ శ్రీవాత్సవ

మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): ఆత్మహత్య అనేది ఎప్పటికీ పరిష్కారం కాదని, మానసిక ఆందోళన, నిరాశ, ఒత్తిడిని ఎదుర్కోవడానికి సరైన చికిత్సలు, కౌన్సెలింగ్ అందుబాటులో ఉన్నాయని వైద్యులు స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా పాటించే ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా మేడ్చల్‌లోని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (మిమ్స్) వైద్యులు విద్యార్థులు, యువతకు పిలుపునిచ్చారు.

మిమ్స్ సైక్రియాట్రీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులపై ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఇందులో ఆత్మహత్య భావనలు కలిగిన విద్యార్థులను గుర్తించి, వారికి కౌన్సెలింగ్ అందించారు. "విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడి, విఫలత భయం, పోటీ కారణంగా వచ్చే నిరాశ భావాలను సకాలంలో గుర్తించి పరిష్కరించగలిగితే ఆత్మహత్యలను పూర్తిగా నివారించవచ్చు" అని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా మిమ్స్ సైక్రియాట్రీ విభాగం హెడ్ %డ% ప్రొఫెసర్ డా. అనురాగ్ శ్రీవాత్సవ మాట్లాడుతూ... "భారతదేశంలో ఆత్మహత్యలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. 2017లో లక్షకు 9.9 శాతం ఆత్మహత్యలు నమోదు కాగా, 2022 నాటికి ఇది 12.4 శాతానికి పెరిగింది. ఏటా సగటున 2 శాతం వృద్ధి ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 15%-%30 ఏళ్ల వయసు గల యువత, విద్యార్థులే ఎక్కువగా ఈ దారుణ నిర్ణయం తీసుకుంటున్నారు" అని తెలిపారు. ఆత్మహత్యలకు చదువులో, ఉద్యోగాల్లో




పోటీ ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సోషల్ మీడియా ప్రభావం, టీనేజ్ వయసులో సంబంధాల వల్ల కలిగే మానసిక సంఘర్షణలు ప్రధాన కారణాలని ఆయన వివరించారు. "ఇలాంటి సమస్యలు వైద్యపరంగా మానసిక రుగ్మతలుగా పరిగణించబడతాయి. ముందుగానే గుర్తించి చికిత్స చేస్తే ఆత్మహత్యలు నివారించవచ్చు. విద్యార్థులు లేదా వారి స్నేహితులు ఆత్మహత్య ఆలోచనలతో ఉంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకోవాలి. సమస్యను దాచిపెట్టకుండా చెబితేనే పరిష్కారం లభిస్తుంది" అని సూచించారు. ఆత్మహత్య ఆలోచనలతో బాధపడుతున్నవారు వెంటనే సహాయం పొందాలని వైద్యులు పిలుపునిచ్చారు. మిమ్స్ సైక్రియాట్రీ హెల్ప్‌లైన్ 9390465470, భారత ప్రభుత్వ టెలిమానస్ హెల్ప్‌లైన్ 1800%-891-%4416కు కాల్ చేసి తమ ఆందోళనను పంచుకోవాలని సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసిన పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి




దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః దోమ మండల కేంద్రంలోని బుధవారం నాడు రైతు వేదికలో మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను సన్మానించి, అవార్డులను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... "ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధికి పునాది. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అపారమైనది. ఇటువంటి అవార్డులు ఉపాధ్యాయులను మరింత ఉత్తేజపరుస్తాయి" అని అన్నారు. గురువులు తమ అంకితభావం, కృషితో అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, సమాజానికి వెలుగునిచ్చే దారిగా నిలుస్తారని ఆయన కొనియాడారు.ఉపాధ్యాయుల త్యాగం, సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, తహశీల్దార్ గోవిందమ్మ, ఎంపీడీవోగ్యామా, మండల విద్యాధికారి వెంకట్, మాజీ వైస్ ఎంపీపీ, బంగ్లా యాదయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, శాంతు కుమార్, బద్రి, సొసైటీ డైరెక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జాకటి వెంకటయ్య, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలిస్ శివ కుమార్ రెడ్డి, పట్లోళ్ల రాఘువేందర్ రెడ్డి, దోమ మండల వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విజయ్ కుమార్, లాల్య,రూప్ సింగ్, ఆంజనేయులు గౌడ్, కేశవులు, రఘుపతి రెడ్డి, సత్యనారాయణ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీమాజీ ఎంపీటీసీలు,సర్పంచులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై ప్రభుత్వం స్పందించకపోవడంతో రైతుల పోరాటం ఉధృతం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శిస్తూ రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ రెవెన్యూ కార్యాలయం ఎదుట బుధవారం రైతు రుణమాఫీ సాధన సమితి అధ్యక్షుడు శంకరప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ ఘట్‌కేసర్ ఉమ్మడి మండలానికి చెందిన సుమారు 1200 మంది రైతులకు రుణమాఫీ వర్తించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుంచి రుణమాఫీ ఆశించి ఎదురుచూస్తున్న రైతులకు న్యాయం జరగడం లేదని, ఇటు అధికారులు కూడా కాలయాపం చేస్తున్నారని తెలిపారు. రైతుల తరఫున ఎన్నోసారి వినతిపత్రాలు సమర్పించినా, నిరసన కార్యక్రమాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉమ్మడి మండల రైతులకు రుణమాఫీ ప్రకటించాలి, లేదంటే ఉద్యమం మరింత తీవ్రతరంగా సాగుతుంది అని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మహేందర్, పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, బొక్క సురేందర్ రెడ్డి, బొక్క కృష్ణరెడ్డి, కట్ట హరినాథ్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న వారిని ఆదుకోవాలి



కొడంగల్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబరు 10): కొడంగల్ పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో గాంధీనగర్ కాలనీకి చెందిన 75 కుటుంబాలు ఇళ్లు కోల్పోతున్నారని వాపోయారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, బాధిత కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూర్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, యు.రమేశ్‌బాబు, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, జగన్‌మోహన్, మొగులప్ప, శ్రీనివాస్, నియాజ్, ఎండీ.జావీద్, శ్రీనివాస్, బాధితులు ఎల్లమ్మ, లక్ష్మణ్, పకీరప్ప, మాల వెంకటమ్మ, రాంపూరం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 10): విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ దీపక్ శ్యామ్సున్ అన్నారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం, స్టోర్ రూమ్, వంట సామాగ్రి తదితర వాటిని పరిశీలించారు. పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌లు శ్రీనివాస్, అనిత, ఆర్ఐ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గం : వికారాబాద్ సీఐ భీమ్ కుమార్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః రాజీ మార్గమే రాజ మార్గమని వికారాబాద్ సీఐ భీమ్ కుమార్‌తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి మరియు సత్వర న్యాయం అందించేందుకు ఈ నెల 13న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులు, ముఖ్యంగా పాతపెండింగ్ కేసులు పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయన్నారు. ప్రజలు తమ కేసులను సామరస్యంగా పరిష్కరించుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అని తెలిపారు. ఇరు వర్గాల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని తెలిపారు.

## మేడ్చల్‌లో తెలుగు భాషా దినోత్సవం...



మేడ్చల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్, 10): మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగ ళవారం తెలుగు భాషా దినోత్సవం, మహాకవి ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తెలుగు భాషా కోవిదుల వేషధారణలో అలరించగా, తెలుగు భాష ఉన్నతతను చాటిన మహాకవుల జీవిత గాథలను వేదికపై ప్రదర్శించారు. విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి మాట్లాడుతూ, తెలుగు భాష మన సంస్కృతి, సాహిత్యానికి వెన్నెముకగా నిలుస్తోందని, భవిష్యత్తు తరాలకు భాషా ప్రాధాన్యతను తెలియజేయడం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాకవి కాళోజీ నారాయణరావు జీవన విశేషాలను స్మరించారు. ప్రజాకవి కాళోజీ తెలంగాణ భాషా, సాహిత్య గౌరవానికి అగ్రగామిగా నిలిచారని, ఆయన రచనలు తెలుగు భాషా సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశాయని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. "నాది బడి పలుకుల భాష కాదు%ౌ% పలుకుబడుల భాష" అన్న కాళోజీ గారి సందేశాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 32 ఆవులకు విముక్తి

**★హిందు జనజాగృతి సమితి కార్యకర్తల చొరవతో ఆవులను తరలిస్తున్న లారీ తనిఖీ – ఆవులను సమర్ధ గోశాలకు తరలింపు**



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10): నందిగామ మండల కేంద్రం మీదుగా అక్రమంగా ఆవులను తరలిస్తున్నట్లు తెలుసుకున్న హిందూ జనజాగృతి సమితి కార్యకర్తలు రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు నందిగామ బైపాస్ వద్ద అక్రమంగా ఆవులను తరలిస్తున్న లారీని ఆపి తనిఖీలు చేయగా



అందులో 32 ఆవులను గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు అక్రమంగా తరలిస్తున్న ఆవులను హైద్రాబాద్ జియాగూడలోని సమర్ధ గోశాలకు తరలించినట్లు వివరించారు. కాగా ఈ విషయమై ఎలాంటి చర్యలు తీసుకున్నారనేది పోలీసులు వెల్లడించాల్సి వుంది.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గొప్పది : బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి గొప్పదని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్లలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిరంతరం పోరాడారని తెలిపారు. ధీరవనిత చాకలి ఐలమ్మ పోరాటాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహానీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, తెలంగాణలో భూపోరాటానికి నాంది పలికిందన్నారు. నేటితరం యువతీయువకులు చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో స్టేట్ ఎండో సెల్ వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రాసేనారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి ఆశోక్, బీజేవైఎం మండల జనరల్ సెక్రటరీ మధుకర్‌రెడ్డి, నాయకులు చాకలి శ్రీనివాస్, వడ్డే గణేష్, అభిలాష్ బాబు, భార్గవ్‌రెడ్డి, బొజ్జ రఘునాథ్‌రెడ్డి,



సురేందర్‌రెడ్డి, జైసింహారెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లకు ఎంపికైన ఉపాధ్యాయులు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10) : చిన్ననాటి నుంచే విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని భావి భారత పౌరులతో పాటు సమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దేది కేవలం ఉపాధ్యాయులకే సాధ్యమవుతుందని మండల విద్యాధికారి పాండు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ,బుధవారం ఆమనగల్లు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డులకు ఎంపికైనట్లు ఆయన వివరించారు. పి సుభాష్ యుపిఎస్ పోలేపల్లి, వి. శ్రీనివాసాచారి పిఎస్ గౌరారం, టీ సంతోష. ఎస్ జి టి. పిఎస్.గేట్ తండాలో ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, డిఈఓ సుసింధర్ రావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. అదేవిధంగా ఆమనగల్లు ఎంఈఓ జిల్లా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని , పులువురు పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందించినట్లు వారు వివరించారు.

### ప్రజల సమస్యలపై అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌కు ఫిర్యాదు చేసిన బాధితుడు





వికారాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10):ధారూర్ మండల తాసిల్దారు ఆఫీసు అధికారుల పరిస్థితి రోజు రోజుకూ దారుణంగాతయారవుతుంది.

పైసా లేనిది ఫైల్ ముందుకు కదలటం లేదు అని దోర్నాల గ్రామానికి చెందిన మహిపాల్ బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వెళ్లి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్‌కు వినతి పత్రం అందజేశాడు. తహసిల్దార్ ను నేరుగా కలిస్తే పని కావటం లేదనివారు పెట్టిన కమిషన్ ఏజెంట్ ని కలిస్తే పని చక చక ఫైల్ ముందుకు వెళుతుందనిలేదంటే రిజిస్టర్ డాక్యుమెంట్ తయారు చేసే ఆన్లైన్ వాల్లని అయిన కలవాలి.బేరం కుదరకపోతే ఫైల్ ఎక్కడో ఒక్క చోట ఆగిపోవాల్సిందే అని ఆయన మదనపు కలెక్టర్కు తెలిపారు.ప్రభుత్వం తల పెట్టిన ప్రతిష్ఠాత్మకమైన రెవెన్యూ సదస్సు లో వచ్చిన భూసమస్య లను సైతం వదలలేదని ఫోన్ చేసి మరీ తహసిల్దార్ కార్యాలయానికి రండి మీది చాలా పెద్ద సమస్య రెవెన్యూ సదస్సు లో తీరదు.మేము పై ఆఫీసు లో వారితో మాట్లాడి చెప్తం అని 2%ѕ%3 రోజులు ఫోన్ చేయకుండా తర్వాత చేసి డాక్యుమెంట్ రిజిస్టర్ దగ్గర ఆన్లైన్ చేపించి ఫలానా వ్యక్తి కి కలవండి అని చెప్తారని ఫిర్యాదుదారుడు తెలిపాడు. రైతు లు తహసిల్దార్ కార్యాలయ అధికారుల తీరు పై దుమ్మెత్తి పోస్తున్నారనిఅడిషనల్ రెవిన్యూ కలెక్టర్ లింగ్యా నాయక్ కు ఫిర్యాదు చేశాడు.

### నేటి నుండి మూడు రోజులు మిషన్ భగిరథ నీటి సరఫరాలో అంతరాయం :మిషన్ భగీరథ ఏ.ఇ.ఇ శ్రీనివాస్



మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 10): గౌరీదేవిపల్లి వద్ద పంపు హౌస్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం నుండి ఈనెల 13వరకు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ పథకం మాడ్గుల ఏ.ఇ.ఇ గాలి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి శనివారం ఉదయం 10గంటల వరకు షట్ డౌన్ కారణంగా మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటికి మిషన్ భగీరథ పథకం నీటి సరఫరా ఉండదని, ఈ అంతరాయానికి ఆయా మండలాల ప్రజలంతా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని సహకరించాలని ఏ.ఇ.ఇ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు బుధవారం శ్రీనివాస్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ భగీరథ తాగునీటి సరఫరాలో అంతరాయ వివరాలు వెల్లడించారు.

### గ్రామ శుభ్రతలో పలుపంచుకుంటా - బి ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి




యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): నంది వనపర్తి గ్రామ శుభ్రతలో తన వంతుగా గ్రామ ప్రజలకు సహకరిస్తానని, పందుల బెడద పై బుధవారం నిర్వహించిన గ్రామసభలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో తన సోదరి ఉదయశ్రీ సర్పంచ్ గా ఉన్నప్పుడు పందుల పెంపకం కోసం వారికీ ప్రత్యేక స్థలాలు కేటాయించినట్లు, వారి జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పరిస్థితులు మలుచుకొని ఉపాధి పొందాల్సిందిగా సూచించినట్లు పేర్కొన్నారు. గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతున్న వేళ ప్రజలకు పందులు పెంపకం దారులు సహకరించాలని కోరారు. చుట్టుపక్కల గ్రామాల్లో పందుల పెంపకం గ్రామానికి దూరంగా చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారని, అదేవిధంగా నంది వనపర్తి లో కూడా చేసుకోవాలని, ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని మలుచుకోవాలని, ఈ విషయంలో గ్రామ పంచాయతీకి, గ్రామ ప్రజలకు తాను తోడుంటానని తెలిపారు.

### ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ అధ్యాపకులు యాదగిరి



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 10): జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మండల కేంద్రం లోని గున్ గల్ ఆదర్శ పాఠశాల అధ్యాపకులు ఎం యాదగిరి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా బుధవారం అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టరేట్ కొంగరకలన్ లో ఈ అవార్డు ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు, యాచారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

### ఎంపీటీసీ, జెడ్పీటిసి ఓటరు ముసాయిదా తుదిజాబితా విడుదల



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 10 ): స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఈనెల 10న ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం జడ్పీటీసీ,ఎంపీటీసీ ఫైనల్ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ లిస్ట్ కు సంబంధించిన 5 ఎంపీటీసీ, 1 జెడ్పీటిసి స్థానానికి సంబంధించిన ఓటర్ లిస్ట్ తుది జాబితాను మండల పరిషత్ కార్యాలయం లోని నోటీసు బోర్డు పై ప్రదర్శించినట్లు ఎంపీడీవో కుసుమ మాధురి వివరించారు. మండలంలో మొత్తం ఓటర్లు సంఖ్య14712 కు గాను పురుషులు 7401, మహిళలు 7311 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా మండలంలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు ఆమె సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీ ఓ వినోద, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్స్ ప్రసన్న, ఝాన్సీ , మండల పరిషత్ సిబ్బంది రమేష్, హాఫిజా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా శశికళ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 10)ః చేవెళ్ల మునిసపల్ పరిధిలోని కేసారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు దేవుని శశికళ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ప్రభుత్వం నుంచి ప్రశంసా పత్రంతో పాటు అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం ఆమెను ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందించి సన్మానించారు.